

విద్యార్థులకు రగ్గుల వితరణ

ప్రజాశక్తి. చింతపల్లి: స్థానిక చేయూత వారియర్స్ ట్రస్ట్ సభ్యులు. ట్రస్ట్ చైర్మన్ దూనబోయిన రమణ ఆధ్వర్యంలో రగ్గుల వితరణకు ఆర్థిక సహాయాన్ని అందించిన డాక్టర్ అధికారి గౌతమి నాయుడు చేతుల మీదుగా చింతపల్లి బీసీ వసతి గృహంలో సుమారు 90 మంది విద్యార్థులకు రగ్గులను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ రమణ మాట్లాడుతూ నిరంతరం సేవే మార్గంగా తమ ట్రస్టు పని చేస్తుందని, దాతల సహకారంతో అనేకమంది నిర్భాగ్యులను, పేదలను ఆదుకునేందుకు తోడ్పడుతుందన్నారు.తమ ట్రస్టు ద్వారా నెలలో రెండు సేవా కార్యక్రమాలను చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఈరెల్లి రాజేష్, జగన్ పంతులు, సత్యనారాయణ, లోవరాజు, గోవింద్, బిలాస్కర్, భాను తదితరులు పాల్గొన్నారు.



రగ్గులు ఇస్తున్న ట్రస్ట్ చైర్మన్ రమణ

సమస్యలు పరిష్కరించాలని

సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆవేదన దీక్ష

-ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వానికి పట్టదా : సిఐటియు- దీక్షా శిబిరాన్ని సందర్శించిన జడ్పిటిసి గంగరాజు

ప్రజాశక్తి-పాడేరు:తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అల్లూరి జిల్లాలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు పాడేరు ఐటీడీఏ ఎదుట సోమవారం ఆవేదన దీక్ష నిర్వహించారు. జిల్లాలోని 22 మండలాల నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగులు ఈ ఆవేదన దీక్షకు తరలివచ్చారు. వణికించే చలి వర్షంలో సుమారు 5 గంటల సేపు ఈ దీక్షను కొనసాగించారు. సిఐటియు జిల్లా కార్య వర్గ సభ్యుడు ఎల్.సుందర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమగ్ర శిక్ష ఉద్యోగుల పట్ల ప్రభుత్వం తీవ్ర అలక్ష్యం వహిస్తుందని, సమస్యల పరిష్కారం కోసం కొన్ని మాసాలుగా దశల వారీ ఆందోళన చేస్తున్నా ప్రభుత్వానికి పట్ట లేదన్నారు. విద్యా శాఖలో పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. విద్యాశాఖను ఎంతో పటిష్టంగా, సమర్థవంతంగా నడుపుతున్నామని చెప్పుకుంటున్న ప్రభుత్వానికి విద్యా శాఖలో కీలకంగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు సమస్యలు కనిపించవా అని ప్రశ్నించారు.మూడు నెలలుగా జీతాలు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కనీసం మానవత్వం కూడా జగన్ ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు.

ఈ దీక్షా శిబిరాన్ని అనంతగిరి జడ్పిటిసి సభ్యుడు దీసరి గంగరాజు సందర్శించి సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆవేదన దీక్షకు మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని తెలిపారు. ఉద్యోగులందరినీ తక్షణం రెగ్యులర్ చేయాలని, హెచ్‌ఆర్‌ఏ, డిఎ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. బకాయి పడ్డ మూడు నెలల వేతనాలు తక్షణం చెల్లించాలని తెలిపారు. సమగ్ర శిక్ష అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్, జనరల్ సెక్రెటరీ వి.జయరాజు, ట్రెజరర్ పి.సింహాచలం, మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెలా ఒకటి నాటికి వేతనాలు చెల్లించాలని, డిఎ బకాయిలు విడుదల చేయాలని కోరారు. పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని, 10 లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్ గ్రాడ్యుటీ, ఫుల్ టైం కాంట్రాక్ట్ విధానాన్ని అమలు చేసి వేతనాన్ని పెంచాలని కోరారు. ఈ దీక్షా శిబిరాన్ని అఖిల భారత గిరిజన ఉద్యోగులు సంఘం కార్యదర్శి బోయపల్లి సింహాచలం, ఏపీటీఎఫ్ నాయకులు రావుల జగన్మోహన్రావు, అంబిడి శ్యాంసుందర్, పోతురాజు, డీపీఎఫ్ అధ్యక్షులు రామకృష్ణ, పిఆర్టియు నాయకులు మోహన్‌బాబులు సందర్శించి మద్దతు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం మహిళ అధ్యక్షురాలు ఎల్.వీరభద్రమ్మ, వివిధ మండలాల నాయకులు సుబ్బారావు మణికంఠేశ్వరరావు, టీ.కోటి, శ్రీనుబాబు, హిమబిందు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సిఆర్ఎంటిలు, కస్తూర్బా ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బంది, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు, భవిత సెంటర్ల ఐఇఆర్పిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఆవేదన దీక్షలో మాట్లాడుతున్న సుందరరావు



సీలేరు బాలికల ఆశ్రమ పాఠశాలలో మెనూ అమలుపై అడిగి తెలుసుకుంటున్న డిడి

మెనూ అమలు చేయకుంటే కఠిన చర్యలు

- గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ కొండలరావు

ప్రజాశక్తి -సీలేరు

విద్యార్థులకు మెనూ తూచ తప్పక అమలు చేయాలని, లేకుంటే చర్యలు తప్పవని గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరక్టర్ ఐ.కొండలరావు హెచ్చరించారు. జీకే వీధి మండలంలో సోమవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. జీకే వీధి ఏకలవ్య, గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల వసతి భవనాలను సందర్శించి, రికార్డులు పరిశీలించారు. విద్యార్థులకు మెనూ అమలు తీరు తదితర అంశాలపై సిబ్బందితో సమావేశం చర్చించి ఆరా తీశారు. దారకొండ బాలురు ఆశ్రమ పాఠశాలకు చేరుకుని విద్యార్థులతో సమావేశమయ్యారు. విద్యార్థులకు పాఠాలు ఏ విధంగా బోధిస్తున్నదీ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీలేరులో గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలకు చేరుకుని రికార్డుల తనిఖీ చేశారు. సిబ్బందితో సమావేశమై విద్యార్థులు సమస్యలపై ఆరా తీశారు. బాలికలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని వార్డెన్ నాగ శకుంతలను ఆదేశించారు. ఏపీ గురుకుల పాఠశాలకు చేరుకుని ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ బుచ్చిబాబు ఉపాధ్యాయులతో సమావేశమై ఉపాధ్యాయుల పనితీరుపై చర్చించారు. అనంతరం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాలలకు లేటుగా హాజరైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు వేడినీళ్లు అందజేయాలని, ఏఎన్ఎంల ఫోన్ నెంబర్లు సంబంధిత ప్రధానోపాధ్యాయుల వద్ద ఉండాలని, విద్యార్థులకు ఆరోగ్య సమస్య తలెత్తిన వైద్య సేవలు అందించాలని ఆదేశించినట్లు చెప్పారు. ప్రతి ఒక్క విద్యార్థికి హెచ్‌బి టెస్ట్ చేసి 6 శాతము తక్కువ ఉన్న విద్యార్థులకు దానికి సంబంధించిన ట్యాబ్లెట్లు రోజుకు రెండు వేసే విధంగా పిడి, టీచర్లే బాధ్యత తీసుకోవాలని కోరారు. విద్యార్థులు ఏ కారణం చేతనే వారి ఇంటికి వెళ్ళినప్పుడు రెండు రోజులు అనుమతి ఇచ్చి మూడో రోజు పాఠశాలకు వచ్చేలా ప్రధానోపాధ్యాయులు వార్డెన్ బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు.

ప్రాణ నష్టం లేకుండా ముందస్తు చర్యలు

-జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి-పాడేరు:రానున్న 24 గంటలకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన కార్యాలయం నుండి రెవెన్యూ, పోలీస్, ఎంపిడి ఓలు, వ్యసాయాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడా ప్రాణ, పశు నష్టం చేకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రవాణాకు అంతరాయం ఏర్పడకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. రాత్రి వేళల్లో ఘాట్ రోడ్డులో రవాణాను నియంత్రించాలన్నారు. పంట కోతలు కోయకుండా రైతులను చైతన్యం చేయాలని స్పష్టం చేసారు. వ్యవసాయాధికారులు, ఉద్యానవన అధికారులు సంబంధిత శాఖ క్షేత్ర స్థాయి సిబ్బందిని అప్రత్తం చేయాలని ఆదేశించారు. వరి పంట కోతల పనులు చేయకూడదన్నారు. ట్రాన్స్ కో అధికారులు విద్యుత్తు సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలన్నారు. పోలీస్ అధికారులు, తహశీల్దారులు జెసిబి వాహనాలను అందుబాటులో ఉంచాలన్నారు. రహదారుల్లో చెట్లు కూలితే వెంటనే తొలగించాలని సూచించారు. దేవీపట్నం, చింతూరు మండలాల వ్యవసాయాధికారులు రైతులకు అందుబాటులో ఉండి తగిన సూచనలు చేయాలని స్పష్టం చేసారు.

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ క్రేన్, కట్టర్లు సిద్ధంగా ఉంచుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. రహదారులకు అడ్డంగా చెట్లు పడితే తొలగింపు పనులు చేపట్టాలని అన్నారు. రవాణాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. భవన నిర్మాణ కాంట్రాక్టర్లు తగిన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. పాడేరు, అరుకు, అనంతగిరి మండలాలలోని ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ నియంత్రించాలని చెప్పారు. ఈ సమావేశంలో పాడేరు, రంపచోడవరం ఐటిడిఏ పి ఓలు వి.అభిషేక్, సూరజ్ గనోరే, 22 మండలాల తహశీల్దారులు, ఎంపిడిఓలు, వ్యవసాయ, ఉద్యాన వన, ట్రాన్స్కో అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-రంపచోడవరం

జిల్లాలోని రంపచోడవరం, మారేడుమిల్లి గురుకుల పాఠశాలల్లో 2023-24 విద్యా సంవత్సరంలో పొరుగు సేవలు (ఔట్ సోర్సింగ్) పద్ధతిలో ఇంగ్లీష్ మీడియంలో బోధించుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రంపచోడవరం ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మారేడుమిల్లి ఎపి ట్రైబల్ వెల్ఫేర్ బాలుర పాఠశాలలో పిజిటి ఇంగ్లీష్ పురుష అభ్యర్థుల నుండి, పంచచోడవరం ఎపి ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో పిజిటి గణితం సబ్జెక్టు బోధించుటకు పోస్ట్ గ్రాడ్యుయేషన్, బీఈడీ పూర్తి చేసి కనీసం 50శాతం మార్పులతో ఉత్తీర్ణత పొంది, ఏపీ టెట్‌లో క్వాలిఫై అయ్యి రెండు దశలలో ఇంగ్లీష్ మీడియం చదివి ఉన్నవారు అర్హులని పేర్కొన్నారు. అర్హతలు కలిగిన అభ్యర్థులు సంబంధిత పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.



మాట్లాడుతున్న జడ్పిటిసి గంగరాజు

సాగు భూములను సాధించుకుందాం

జడ్పిటిసి గంగరాజు

ప్రజాశక్తి అనంతగిరి:రైతుల సాగులో ఉన్న భూములను విజయనగరం పూసపాటి జమీందారుల కొంతమంది తమవి అంటూ సవాల్ చేస్తూ హైకోర్టుకు పిటిషన్ దాఖలు చేశారని, రైతుల పక్షాన అండగా నిలుస్తూ పిటిషన్ దాఖలు చేసి భూములు దక్కించుకుంటామని సిపిఎం జెడ్పిటిసి దీసరి గంగరాజు తెలిపారు.విజయనగరం పూసపాటి మహారాజుల పై తిరుగుబాటుకు ప్రత్యేక ప్రణాళికతో రైతులతో పోరాటానికి సన్నద్ధం చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1/70, ఫేచా వంటి చట్టాలను తుంగలో తొక్కి కొండిభ, టోకురు, అనంతగిరి, ఎగువశోభ, పంచాయతీ పరిధిలో సుమారు 15 గ్రామాలకు చెందిన 300 మంది రైతులు పైగా 800 ఎకరాల భూమిలో తాత ముత్తాతల కాలం నుండి వ్యవసాయ పంటలు పండిస్తూ జీవన ఆధారం కొనసాగిస్తున్నారని తెలిపారు.ఈ మధ్యకాలంలో విజయనగరం పుష్పటి మహారాజులు చొరబడి వారికి చెందిన భూములు ఉన్నాయంటూ దౌర్యనం చేస్తున్నారన్నారు. ఈ మధ్యకాలంలో దొంగ పత్రాలను సృష్టించి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారన్నారు. ఆ భూముల వ్యవహారంపై హైకోర్టు పాడేరు సబ్ కలెక్టర్‌కు రిఫర్ చేయగా సోమవారం ఇరుపక్షాలు హాజరుకావడం జరిగిందన్నారు. సబ్ కలెక్టర్ సాగులో ఉన్న రైతులతో సుధీర్ఘంగా చర్చించారన్నారు. ఇప్పటికైనా విజయనగరం పూసపాటి మహారాజులు రైతుల భూముల జోలికి రావద్దని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టోకూరు మాజీ సర్పంచ్ దొన్ను, వార్డు మెంబర్ పాంగి, లక్ష్మణరావు, గ్రామ పెద్దలు సోమల, ఆనందరావు, గెమ్మెల రాజు, కిలో లక్ష్మణరావు, జన్ని పాల్గొన్నారు.



భవిత కేంద్రంలో విభిన్న ప్రతిభావంత పిల్లలు

విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

ప్రజాశక్తి-దుంబ్రిగుడ:మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎస్.సుందరరావు మాట్లాడుతూ, మండలంలోని దివ్యాంగ పిల్లలందరూ భవిత కేంద్రాన్ని సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్పి ఏ.కిరణ్ కుమార్, పి.కల్యాణి, సిబ్బంది పార్వతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలని ఆందోళన

ప్రజాశక్తి-రంపచోడవరం

పాఠశాల ఆఫీసు రూమ్‌లో అసభ్యకరమైన (రాసలీలలు) కార్యక్రమాలు చేస్తున్న వై.రామవరం మండలం, పి.ఎర్రగొండ గురుకులం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావును సస్పెండ్ చెయ్యాలని కోరుతూ ఎపి ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం కళాశాల గేటు ముందు విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోత రామారావు, జిల్లా నాయకులు కె.శాంతిరాజు మాట్లాడుతూ కళాశాలలో ఉన్న సమస్యలు పరిష్కారం చెయ్యాలని, ప్రిన్సిపల్ వ్యవహార శైలిపైనా కళాశాలకు వచ్చిన గురుకులం జాయింట్ సెక్రటరీకి విద్యార్థులు రాతపూర్వకంగా ఇచ్చారని, తమ సంఘం తరపున నవంబర్ 29న ఐటిడిఎ ప్రాజెక్టు అధికారికి ఫిర్యాదు చేశామని చెప్పారు. అయినా నేటికీ ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోక పోవడం దారుణమన్నారు. ఏకలవ్య ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ రామకృష్ణ ధర్నా వద్దకు వచ్చి సమస్యలన్నీ పరిస్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఆఫీసు రూమ్‌లో అసభ్యకరమైన (రాసలీలలు) కార్యక్రమాలు కొనసాగిస్తున్న ప్రిన్సిపాల్‌ని సస్పెండ్ చెయ్యాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. దీనిపై గురుకులం సెల్ జాయింట్ సెక్రటరీకి ఫోన్ చెయ్యగా ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోత రామారావు, విద్యార్థులు మాట్లాడారు. ఇన్ని రోజులైనా ప్రిన్సిపాల్ మీద చర్యలు ఎందుకు తీసుకోలేదని అడగగా, ప్రిన్సిపాల్ సెక్రటరీ మధ్యప్రదేశ్ ఎన్నికల డ్యూటీలో ఉన్నారని, ఆయన రాగానే ప్రిన్సిపాల్ మీద చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా ఆందోళనను విరమించారు. ప్రిన్సిపాల్‌ని సస్పెండ్ చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు గడుతురి మల్లిఖార్జునరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



వర్షంలోనూ ఆందోళన చేస్తున్న విద్యార్థినులు, మాట్లాడుతున్న గిరిజన సంఘం రాష్ట్ర నేత రామారావు

తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు

ప్రజాశక్తి-మారేడుమిల్లి : మన్యంలో తాగునీటి ఇబ్బందుల్లో లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు జెడ్పిటిసి గొర్లె బాలాజీబాబు, ఎంపిపి సార్ల లలిత కుమారి అన్నారు. సోమవారం మారేడుమిల్లి మండలం డివి కోట పంచాయతీ లంకపాకలు, పులి గుప్పు వీధి, తాడేపల్లి పంచాయతీ పీజీ లంక గ్రామాల్లో జల్ జీవన్ మిషన్ పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైసీపీ మండల కన్వీనర్ సత్తి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గతంలో మండలంలో గిరిజనులకు తాగునీటికి చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం ఈ ప్రభుత్వం గిరిజన గ్రామాల్లో తాగునీరు సమస్య రాకూడదని ముందస్తు తీసుకుంటుందని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తుంబుడు లత, సర్పంచులు బట్ట సోమలమ్మ, అందాల సోమిరెడ్డి, వైసీపీ మండల కార్యదర్శి బొడ్డేటి గంగరాజు, ఏఎంసి డైరెక్టర్ దూడస్మిత్ వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎంపిపి, జెపిటిసి సభ్యులు

టిడిపిలో 200 మంది చేరిక

ప్రజాశక్తి-రాజవొమ్మంగి

వైసిపికి చెందిన సుమారు 200 మంది మాజీ ప్రజా ప్రతినిధులు టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావ్ ఆధ్వర్యంలో మండలంలోని మాజీ జెడ్పిటిసి కోసూరి బుజ్జిచిన్నలమ్మ, 9 పంచాయతీలకు చెందిన మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వాసంశెట్టి గంగాధర్, చలుమర్తి నాగేశ్వరరావు, తమదాల సత్యనారాయణ, తమదాల సరస్వతి, గురుజు ప్రతాప్, బొడ్డు రాంబాబు, ఎలిశెట్టి అప్పలరాజు, కోపూరి రత్నం, మార్నిడి రామచక్రం, గణజాల నారాయణరావు, లకంసాని మల్లిబాబు, మాడెం చిట్టిబాబు, దబ్బా రమేష్, గణజాల సురేష్, రేలంగి శ్రీను, గణజాల మలిఖార్జున, తోట వీరబాబు, కంటపురెడ్డి వీరబాబు, పురంశెట్టి సూర్యానారాయణమూర్తి, ఉంగరాల శ్రీను, చిలకచర్ల వీరబాబు, కోసూరిలోవ వీర వెంకట్రెడ్డి, విల్లా సత్తిరాజులతో బాటు మరి కొంతమంది సోమవారం కాకినాడ జిల్లా మూలపేట గ్రామశివారు టిడిపి క్యాంప్ సైట్‌లో లోకేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.



స్పందనలో ప్రజల సమస్యలు వింటున్న ఐటిడిఎ పిఒ, సబ్ కలెక్టర్ తదితరులు

స్పందన అర్జీలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-రంపచోడవరం

ఏజెన్సీలోని పలు ప్రాంతాల నుండి వచ్చి స్పందన కార్యక్రమంలో సమర్పించిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే ఆదేశించారు. స్థానిక ఐటిడిఎ సమావేశపు హాలులో సోమవారం నిర్వహించిన స్పందనకు 19 దరఖాస్తులు వచ్చాయి. వాటిని పిఒ సూరజ్ గనోరే, సబ్ కలెక్టర్. శుభం బన్సల్, ఏపీఓ సిహెచ్.శ్రీనివాసరావు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,డి.ఎస్ శాస్త్రి, ఏడియంహెచ్‌ఓ జి.ప్రకాశం, వెలుగు ఏపీడీ ఎ.శ్రీనివాసరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందించాలి

ప్రజాశక్తి-రాజవొమ్మంగి

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందించాలని స్థానిక ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అన్నారు, సోమవారం స్థానిక ఎంఆర్సి కార్యాలయంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల రిఫ్రెషింగ్ శిక్షణ కార్యక్రమం జరిగింది. శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీపీ గోము వెంకటలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా అందించే బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కనిగిరి గంగాధర్, ఎంపీడీవో లోకుల యాదగిరిశ్వరరావు, పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వైసీపీ నేతలు దాట్ల వెంకటేశ్వరరాజు, కనిగిరి వీరబాబు, వాలంటీర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి వెంకటలక్ష్మి

కురుస్తున్న మంచు.. తెరిపివ్వని వర్షం...

వణికిస్తున్న చలి
ఏజెన్సీలో మిచౌంగ్ తుపాన్ ప్రభావం


పాడేరులో కురుస్తున్న మంచు

ప్రజాశక్తి-పాడేరు:అల్లూరి జిల్లాలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో సోమవారం ఉదయం నుంచి వాతావరణంలో మార్పు చోటు చేసుకుంది. వణికించే చలి గాలులతోపాటు తుఫాన్ కారణంగా వర్షం తోడయ్యింది. మన్యం అంతటా మబ్బులు దట్టంగా మంచు కమ్మేసి మరింత చలి తీవ్రత పెరిగింది. ఖరీఫ్ వరి కోతలు ప్రారంభించిన గిరిజన రైతులు తుఫాన్ ముప్పు నుంచి తమ వరి పంటను రక్షించుకునేందుకు తల మునకల య్యారు. కొన్నిచోట్ల కోతలు పూర్తి కాగా మరి కొన్ని చోట్ల కోతలు చేపట్టేందుకు రైతులు సన్నాహాలు చేసుకున్న నేపథ్యంలో ఈ తుఫాన్ వర్షం ఎదురయ్యింది. దీంతో, రైతుల్లో ఆందోళన నెల కొంది.

ఎడతెరిపి లేని వర్షం

దుంబ్రిగుడ:మిచాంగ్ తుఫాన్ ప్రభావం కారణంగా మండలంలో తెల్లవార్లు నుంచి ఎడతెరిపి లేకుండా మోస్తారు వర్షం కురిసింది. ఉదయం నుంచి చల్లటి గాలులతో కూడిన వర్షం కురవడంతో బయటికి వెళ్లిన గిరిజనులు ఇబ్బందులు పడ్డారు. ఈ వర్షంతో ధాన్యం కుప్పలు తడిసిపోయి పాడైపోతాయని గిరి రైతులు ఆందోళన చెందుతున్నారు. వరికుప్పల్లో ధన్యంపైన టార్పన్లు కప్పి రైతులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తుఫాన్ ప్రభావంతో చాపరాయి జలపాతం పర్యాటకులు లేక వెలవెల బోయింది.

పెదబయలు:వర్షం కారణంగా స్థానిక వారపు సంత సాగ లేదు. సంతల బురదమయంగా మారడంతో వ్యాపారులు అవస్థలు పడ్డారు. ఉదయం నుంచి చల్లటి వాతావరణం ఏర్పడింది. మధ్యాహ్నం చల్లటి చలిగాలులు విస్తూ సుమారు గంటసేపు మోస్తరు వర్షం కురిసింది. విద్యాశాఖకు సెలవు ప్రకటించినప్పటికి కొన్ని ప్రముఖ పాఠశాలలు యధావిధిగా కొనసాగాయి. స్థానిక సెంటాన్స్ మాత్రమే మూతపడింది.

నేడు విద్యా సంస్థలకు సెలవు

మిచాంగ్ తుఫాన్ కారణంగా జిల్లాలోని అన్ని పాఠశాలలకు మంగళవారం సెలవు ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రకటించారు. తుఫాన్ ప్రభావం అధికంగా ఉండే పరిస్థితి ఉన్న దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయమైన ఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తమై చర్యలు చేపట్టారు.

వర్షంతో వారపు సంతలో ఇబ్బందులు

విఆర్.పురం : తుపాన్ కారణంగా వర్షం కురవడంతో సోమవారం మండల కేంద్రంలో జరిగిన వారపు సంతలో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సంతలో కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారులు, కొనుగోలు దారులు నానా అవస్థలు పడ్డారు. ఉదయం నుండి మేఘమృతమై చల్లటి వాతావరణం ఏర్పడింది. మధ్యాహ్నం మూడు గంటల నుండి చల్లటి చలిగాలులు వీస్తూ సుమారు నాలుగు గంటల నుండి 5 గంటల వరకు గంటసేపు మోస్తారు వర్షం కురిసింది. దీంతో సంతకు వచ్చిన వ్యాపారులు తిరుగుమొఖం పట్టారు. కూరగాయలు, చిరువ్యాపారాలు మెయిన్ రోడ్డుపై దుకాణాలు పెట్టారు. కొంత మంది వ్యాపారస్తులు బరకాలు కప్పుకొని వ్యాపారం చేశారు.

సీలేరులో వర్షం

సీలేరు : తుఫాన్ నేపథ్యంలో జికె.వీధి మండలం సీలేరు, దారకొండ పరిసర ప్రాంతాల్లో సోమవారం ఆకాశం మేఘావృతమై మబ్బులతో కూడిన వాతావరణం నెలకొంది. చిరుజల్లులు కురుస్తూ చిరుగాళ్ళు వీస్తుండడంతో చలి తీవ్రత అధికమైంది.


పాడేరులో కురుస్తున్న వర్షం

గిరిజనులకు పథకాలు ఏవీ?

ప్రజాశక్తి- చింతపల్లి: 2024లో జరిగే ఎన్నికలలో జనసేన-తెదేపా ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని పాడేరు నియోజకవర్గ సీనియర్ జన సైనికురాలు కిట్లంగి పద్మ అన్నారు. ఆ పార్టీ అధికార ప్రతినిధి బొంకుల దివ్యత తో కలిసి మండలంలోని గొందిపాకల పంచాయతీ పరిధిలోని చినబరడ, చెరువు వీధి గ్రామాలలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. వైకాపా ప్రభుత్వం మన్య ప్రాంత ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో తీవ్రంగా మోసం చేసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించే దిశగా కార్యచరణ ఉంటుందని ఆమె తెలిపారు.

లోకేష్ పాదయాత్రను జయప్రదం చేయాలి
టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు అనిత

ప్రజాశక్తి -నక్కపల్లి:టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రను జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. నక్కపల్లిలో ఆమె స్వగృహంలో సోమవారం సాయంత్రం నియోజకవర్గ పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ, తుఫాన్ ప్రభావంతో వాయిదా పడ్డ పాదయాత్ర ఈనెల 9వ తేదీ రాత్రి పాయకరావుపేటకు చేరుతుందన్నారు. 10న నక్కపల్లి మండలానికి పాదయాత్ర చేరుకుంటుందని, మూలపర్ర గ్రామంలో రాత్రి లోకేష్ బస చేస్తారన్నారు. 11న ఉపమాక మీదగా ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు తిమ్మాపురం చేరుకుని బహిరంగ సభలో మాట్లాడ తారన్నారు. రాత్రికి దార్లపూడి చేరుకుని బస చేస్తారని, మరుసటి రోజు ఏటికొప్పాక మీదుగా పాదయాత్ర కొనసాగుతుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు లోకేష్ పాదయాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల పార్టీ మండల శాఖ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

పథకాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-మాడుగుల: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకోవాలని ఎంపీడీవో కోరారు. సోమవారం మండలంలోని అవురువాడ పంచాయతీ పరిధిలో జరిగిన వికసిత భారత్ కార్యక్రమంలో మండల పరిషత్ విస్తరణాధికారి మీనా కుమారి పాల్గొని పథకాలను తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న 18 రకాల పథకాలపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. అర్హులందరూ కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కీముడు మాధవి, వెలుగు సిసి అప్పలనాయుడు, వివో రావాడ కొండబాబు, దేవుడమ్మ, సచివాలయ కన్వీనర్ తంటపరెడ్డి బన్నీ పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సోమవారం రూ.2.47లక్షల చెక్కులను ముగ్గురు బాధితులకు అందజేశారు. మాకవరపాలెం మండలం కొండల అగ్రహారంకు చెందిన అంజూరి భాగ్యలక్ష్మికు రూ.1..40లక్షలు, బిక్కవోలు ప్రసాద్‌కు రూ.35వేలు, లచ్చన్నపాలెం గ్రామానికి చెందిన సామిరెడ్డి నాగవెంకటరమణకు రూ.72వేలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాకవరపాలెం ఎంపిపి రుత్తల సత్యనారాయణ, మండల వైసిపి అధ్యక్షులు రుత్తల వాసు పాల్గొన్నారు.

ఫొటో మార్ఫింగ్‌పై చర్యలు తీసుకోవాలి : విదసం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:నర్సీపట్నం జోన్ విదసం ఐక్యవేదిక అడ్వైజర్ నేతల నాగేశ్వరరావు ఫొటోను పోలీస్ హెచ్చరిక చెడ్డి గ్యాంగ్ దొంగల పోస్టర్‌లో మార్ఫింగ్ చేసి వాట్సాప్ గ్రూపులో పోస్టు చేసిన వారిపై చట్టప్రకారం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని విదసం ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ బూసి వెంకటరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల నర్సీపట్నం పోలీసులు పౌరరక్షణ కోసం చెడ్డి గ్యాంగ్ దొంగల ఫొటోలతో కూడిన పోస్టర్‌ను విడుదల చేశారని, దీనిలో ఒక దొంగ స్థానంలో నేతల నాగేశ్వరారవు ఫొటో మార్ఫింగ్ చేసి మన నర్సీపట్నం(ఓల్డ్ అండ్ ఒరిజినల్) వాట్సాప్ గ్రూపులో గ్రూపు సభ్యులు సర్క్యులేట్ చేశారన్నారు.

ఈ సంఘటనపై అవమానం, మానసిక ఒత్తిడి వేదినకు గురైన నాగేశ్వరరావు గత నెల 15వ తేదీన నర్సీపట్నం టౌన్ పోలీసులకు గ్రూప్ అడ్మిన్ శ్రావణ్‌లపై ఫిర్యాదు చేయడం జరిగిందని, నేటి వరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోగా బాధితుడికి కేసు పురోగతిపై సమాచార ఇవ్వలేదన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేసి కేసు నమోదు చేసి దోషులను కఠినంగా శిక్షించాలని జిల్లా కలెక్టర్‌లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- డిప్యూటీ సిఎం బూడి ముత్యాల నాయుడు

ప్రజాశక్తి-మాడుగుల: మిచాంగ్ తుఫాను హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో మండల స్థాయి అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. తుఫాను కారణంగా మాడుగులలో పర్యటించిన ఆయన అధికారులకు అనేక సూచనలు ఇచ్చారు. అధికారులు స్థానికంగానే అందుబాటులో ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రెవెన్యూ, ఆర్అండ్‌బి, విద్యుత్, పోలీస్ శాఖ అధికారులు సహా ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉంటూ పరిస్థితులను పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీపీ వేమవరపు రామధర్మజ, నాయకులు తాళపు రెడ్డి రాజా రామ్, సర్పంచ్ ఎడ్ల కళావతి, జవ్వాది వరహాలు పాల్గొన్నారు.

చీడికాడ: తుఫానుతో రానున్న రోజుల్లో జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మాడుగుల నియోజకవర్గం చీడికాడ మండలంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు కోరారు. మండల తహసిల్దార్ కార్యాలయంలో అధికారులతో తుఫాన్‌పై సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, అల్పపీడనం తీవ్ర వాయు గుండంగా మరవచ్చునని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

కాఫీ రైతుల సమస్యలను పరిష్కరించాలి
-కాఫీ రైతులు సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గెమ్మెలి చినబాబు

ప్రజాశక్తి- అరకులోయ:గిరిజన కాఫీ రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కాఫీ రైతుల సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు, సుంకరమెట్ట సర్పంచ్ గెమ్మిలి చిన్నబాబు డిమాండ్ చేశారు. సోమవారం అరకులోయ గిరిజన సంఘం కార్యాలయంలో కాఫీ రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏజెన్సీలో ఆదివాసి గిరిజనులు కాఫీ, మిరియాలు అంతర్ పంటలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు..ఆదాయం కోసం రాత్రి, పగలు కష్టపడి పని చేస్తున్నారని ఆయన అన్నారు. కాఫీ అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు విడుదల చేయకుండా రైతులను తీవ్రంగా మోసం చేస్తున్నారన్నారు. ఐటిడిఏ అధికారులు కనీసం రైతులకు రావలసిన ప్రోత్సాహక నిధులు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన అన్నారు. 2019 నుండి కాఫీ రైతులకు కలుపు తీయుట, ఫైర్ లైన్, గోతులు తవ్వడం, మొక్కలు నాటడం వంటి పనులకు రావలసిన కాఫీ ప్రోత్సాహక నిధులు రైతులకు నేటి వరకు అందలేదని ఆయన స్పష్టం చేశారు. కొత్తగా కాఫీ తోటల అభివృద్ధి కోసం ఐటిడిఏ కేటాయించిన సొమ్ము ఏమైందో సమగ్ర విచారణ చేసి కాఫీ రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు.కాఫీకి గిరాకీ ఉన్నప్పుడు రైతులకు ఎందుకు గిట్టుబాటు ధర ప్రకటించలేదని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వమే కిలో కాఫీ రూ.500, మిరియాలు కిలో రూ.1000లకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు చిన్నబాబు

బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి


వినతిపత్రం అందజేస్తున్న తాతారావు

ప్రజాశక్తి - రాజవొమ్మంగి : మండలంలో జాతీయ రహదారి 516ఇ విస్తరణ పనుల్లో గృహాలు, షాప్‌లు కోల్పోయిన బాధితులకు ప్రకటించిన నష్టపరిహారం తక్షణమే చెల్లించేలా చర్యలు చేపట్టాలని మాజీ సొసైటీ అధ్యక్షులు గుణజాల తాతారావ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభమ్ బన్సల్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించిన సబ్ కలెక్టర్ మాట్లాడుతూ 4 రోజుల క్రితమే పేమెంట్ ఎప్రోవల్ వచ్చిందని, అప్లోడ్ వర్క్ జరుగుతోందని, వారం రోజుల్లో వర్క్ పూర్తిచేసి బాధితులకు పరిహారం చెల్లించడం జరుగుతుందరని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వాసంశెట్టి గంగాధర్, గురుజు ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ సంక్షేమ ఫలాలు


ఇంటింటా ప్రచారంలో వైసిపి నేతలు

ప్రజాశక్తి-కొయ్యూరు : పేదలందరికీ వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందని ఎంపిపి బడుగు రమేష్ తెలిపారు. మండలంలోని శరభన్నపాలెం గ్రామ సచివాలయం పరిధిలో సోమవారం ఎపికి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు జల్లి బాబులు, జెసిఎస్ కన్వీనర్ సుధాకర్, గాడి సత్యనారాయణ, సావిత్రి, ఎంపిటిసి సోమగాంధీ, సర్పంచ్ కిముడు సత్యనారాయణ, ఉపసర్పంచ్ పాల్గొన్నారు.

త్వరితగతిన కులగణన సర్వే

ప్రజాశక్తి- భీమునిపట్నం: ఈనెల 9 నుంచి చేపట్టనున్న కులగణన సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ లవరాజు.పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, కులగణన సర్వే ప్రాధాన్యతను వివరించారు. కులగణన సర్వేపై శిక్షణనిచ్చారు.కార్యక్రమంలో పంచాయతీ విస్తరణాధికారి జి.అప్పలరాజు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలోని వేములవలస, బిపి.కళ్లాలు వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కేంద్రం ప్రభుత్వం అందిస్తున్న గరీబ్ కల్యాణ్ అన్న యోజన,పిఎం అవాస్ యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, ఉజ్వల యోజన, అయుష్మాన్ భారత్, విశ్వకర్మ యోజన, జల్‌జీవన్ మిషన్, కిసాన్ క్రెడిట్ కార్డులు, జన్‌ధన్ యోజన వంటి పథకాలను అవగాహనతో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపిడిఒ లవరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయా పథకాల లబ్ధిదారుల అనుభవాలను వారితోనే చెప్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోన పైడిరాజు, పి.వి ప్రసాదరావు పట్నాయక్, మీసాల రామునాయుడు, కె.రామ నాయుడు, కోరాడ అప్పలస్వామి నాయుడు, కోరాడ రాంబాబు, కోన శ్రీను, బండారు అనిల్‌కుమార్, డిఆర్‌కె. రాజు, పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-మారేడుమిల్లి :మండలంలోని సున్నంపాడు పంచాయతీ తొర్రూరు గ్రామ వాలంటరీ పల్లాల సోమిరెడ్డి ఇల్లు శనివారం అగ్ని ప్రమాదంలో ఆహుతి కాగా, విషయం తెలుసుకున్న జనసేన, టిడిపి పార్టీల డివిజన్ సమన్వయ కమిటీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి సోమవారం రూ.10,500 ఆర్థిక సాయం అందించారు.

అలాగే జనసేన పార్టీ మండల అధ్యక్షులు మళ్ల దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు భీశెట్టి సత్య చేతుల మీదుగా దుప్పట్లు, కూరగాయలు, బియ్యం, జనసేన రంపచోడవరం డివిజన్ ఆధ్వర్యంలో రూ.3800 అందించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేస్తున్న జనసేననేతలు

ఆర్ఆర్ఆర్‌తో కాలుష్య నియంత్రణ



స్వచ్ఛత పక్వాడాలో ఉద్యోగులతో ఎన్ఎస్‌టిఎల్ డైరెక్టర్ అబ్రహం వర్గీస్

ఎన్ఎస్‌టిఎల్‌లో స్వచ్ఛత అవగాహన దినోత్సవం

ప్రజాశక్తి -కరాస: కాలుష్య స్థాయిలను అదుపులో ఉంచేందుకు ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్) పద్ధతులను అవలంబించాల్సిన అవసరం ఉందనిఎన్ఎస్‌టిఎల్ డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వర్గీస్ అన్నారు. సోమవారం ఎన్ఎస్‌టిఎల్‌లో స్వచ్ఛత పక్షోత్సవాల్లో భాగంగా అవగాహన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అబ్రహం వర్గీస్ మాట్లాడుతూ మానవునిశ్రేయస్సు, మనస్సు, ఆరోగ్యాన్ని భౌతిక, ఆధ్యాత్మికపరంగా నిర్ధారించేందుకు జీవితంలో స్వచ్ఛత చాలా ముఖ్యమైన అంశమన్నారు. స్వచ్ఛభారత్ కలను సాకారంలో ఉద్యోగులు చురుకైన భాగస్వామ్యం అందించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్‌దాస్, గ్రూప్ డైరెక్టర్ సిహెచ్‌వి.సత్య శ్రీనివాస్, ఇతర శాస్త్రవేత్తలు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి సాయానికి వినతి

ప్రజాశక్తి- ములగాడ: కాలేయం వ్యాధితో బాధపడుతున్న తనకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని 60వ వార్డు అశోక్‌నగర్‌కు చెందిన మర్రిపు శ్రీనివాసరావు వేడుకున్నాడు సోమవారం వైసిపి నగర ప్రధాన కార్యదర్శి సరగడం పత్నిరావు నేతృత్వంలో పశ్చిమ నియోజకవర్గ వైసిపి ప్రాంతీయ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్‌ను తన ఆరోగ్య, ఆర్థిక పరిస్థితిని విన్నవించారు. ఇప్పటికే నగరంలోని విజేత హాస్పిటల్‌లో రెండుసార్లు ఆపరేషన్ జరిగిందని, సుమారు రూ.నాలుగు లక్షలు అప్పులు చేసి వైద్యానికి ఖర్చు చేశానని విన్నవించారు. ఆర్థిక ఇబ్బందులో ఉన్న తనను ప్రభుత్వపరంగా ఆదుకుని, తన ఆరోగ్యానికి భరోసానివ్వాలని కోరాఉ. దీనిపై ఆనందకుమార్ స్పందిస్తూ,ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకెళ్లి సాయం చేస్తానని భరోసానిచ్చారు.

గాయపడిన వైసిపి నేతకు పరామర్శ

ములగాడ: స్కూటీపై వెళుతూ గతనెల 28న గాజువాక రోడ్డులో ప్రమాదానికి గురై తీవ్ర గాయాలపాలైన 40వ వార్డు ఎకెసి కాలనీ, ఎస్‌సి,ఎస్‌టి యూనియన్ ప్రెసిడెంట్, వైసిపి కార్యనిర్వాహణ గృహసారథిగా బాలకృష్ణను పార్టీ సమన్వయకర్త ఆడారి ఆనందకుమార్‌తోపాటు ఇతర నేతలు సోమవారం పరామర్శించారు. బాలకృష్ణ ఇంటికి వచ్చి పరామర్శించి, ఆర్థికంగా అండగా ఉంటానని భరోసానిచ్చారు. వార్డు కార్పొరేటర్‌గుండపు నాగేశ్వరరావు, వార్డు


ప్రమాదబాధితుడిని పరామర్శిస్తున్న ఆనందకుమార్

'సన' ఇంజనీరింగ్ కంపెనీపై చర్యలకు వినతి

ప్రజాశక్తి- గాజువాక: జివిఎంసి 87వ వార్డులోని గాజువాక ఆటోనగర్ ఇ-బ్లాక్‌లో ఉన్న సన ఇంజనీరింగ్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని వైసిపి ఐదువార్డుల అధ్యక్షులు బొడ్డ గోవిందు కోరారు. సోమవారం ఐలా కమిషనర్ జైచంద్రకు నతి పత్రం అందజేశారు. కంపెనీలో అర్ధరాత్రి వరకు వెల్డింగ్, ఇసుక బ్లాస్టింగ్ పనులు చేస్తున్నారని, దుమ్ము, ధూళి, పొగలతో కంపెనీ వద్ద వాయు, శబ్ద కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతే కాకుండా కంపెనీ గోడ ఎత్తు తక్కువగా ఉండడంతో ఇక్కడ పనిచేసే కార్మికులు పరిసరమహిళల పట్ల అసభ్యకరంగా చూస్తున్నారని విన్నవించారు. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-రంపచోడవరం : రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో హోటల్ మేనేజ్మెంట్ ఉద్యోగాల కోసం ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ఐటిఐ పూర్తిచేసిన గిరిజన యువతి యువకుల నుండి శిక్షణ కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెవెన్యూ, ఎక్సైజ్, ఆర్‌యస్ అండ్ టూరిజం, కల్చర్ మ్యూజియం అండ్ అర్చలజీ, సీదాప్ హాస్పిటలిటీ ద్వారా దేమిచేఫ్ దే పార్టీస్ ఉద్యోగాలకు నాలుగు నెలలపాటు శిక్షణ, రెస్టారెంట్ కెప్టెన్ ఉద్యోగాల కొరకు మూడు నెలలపాటు శిక్షణ పొందేందుకు 18 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న గిరిజన యువతి యువకులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. 15 మందికి తిరుపతిలో శిక్షణ పొందిన అనంతరం ఉద్యోగాలు ఏర్పాటు చేయడం కొరకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తిగల యువతి యువకులు ఈనెల 5 నుండి 7వ తేదీ వరకు రంపచోడవరం ఐటీడీఏలో దరఖాస్తులు చేసుకోవచ్చని, ఇతర వివరాలకు 8333868772 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

సచివాలయ సిబ్బంది, వాలంటీర్లకు శిక్షణ

ప్రజాశక్తి-మారేడుమిల్లి :మండలంలో సున్నంపాడు గ్రామ సచివాలయంలో సోమవారం గ్రామ సచివాల సిబ్బంది, వాలంటీర్లకు రీ ప్రెస్సర్స్ ట్రైనింగ్ కోర్స్ నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. ఈనెల 4 నుండి 9వ తేదీ వరకు ఈ శిక్షణ ఉంటుందని చెప్పారు. పరిశీలకులుగా బాపట్ల ఈటిసి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఏ వీర కిషోర్, సర్పంచ్ వెలుగురి చిన్న లచ్చిరెడ్డి పాల్గొన్నారు.

డాక్టర్ మురళీమోహన్‌కు సిజిపి ప్రశంస


ప్రశంసాపత్రం అందుకుంటున్న డాక్టర్ మురళీమోహన్

ప్రజాశక్తి- విశాఖపట్నం : చెన్నైలోని కాలేజ్ ఆఫ్ జనరల్ ప్రాక్టీషనర్స్ (సిజిపి) సంస్థ తన సేవలను గుర్తించి గౌరవ ప్రశంసాపత్రం అందజేసిందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) కోశాధికారి డాక్టర్ మురళీమోహన్ తెలిపారు. ఆదివారం కొలకత్తాలో జరిగిన ఐఎంఎ, సిజిపి జాతీయ సదస్సు, స్నాతకోత్సవంలో పశ్చిమ బెంగాల్ మంత్రి జనాబ్ జావేద్‌ఖాన్, ఎంపీ డాక్టర్ సంతాన్‌సేన్,ఎమ్మెల్యే డాక్టర్ నిర్మల్ మాగి, ఐఎంఎ పూర్వ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జెఎ.జయలాల్, ఐఎంఎ, సిజిపి డీన్ డాక్టర్ రాయపు రమేష్‌బాబు, నూతన డీన్ డాక్టర్ సత్యజిత్ బోరా వంటి ప్రముఖుల సమక్షంలో ఐఎంఎ జాతీయఅధ్యక్షుడు డాక్టర్ శరద్‌కుమార్ అగర్వాల్ నుంచి ప్రశంసాపత్రం స్వీకరించినట్లు తెలిపారు.కాలేజ్ ఆఫ్ జనరల్ ప్రాక్టీషనర్స్ తన సేవలను గుర్తించి, ప్రశంసాపత్రం అందజేయడం ఆనందంగా ఉందని డాక్టర్ మురళీమోహన్ ప్రజాశక్తితో తెలిపారు. సదస్సులో దేశం నలుమూలల నుంచి అనేకమంది వైద్యులు పాల్గొన్నారు

ప్రకృతి సిద్ధమైన కషాయాలతో తెగుళ్ల నివారణ

ప్రజాశక్తి- ఆనందపురం: నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం వంటి ప్రకృతి సిద్ధమైన కషాయాలతో పైర్లలోని తెగుళ్లు, చీడపీడలను నివారించవచ్చని జిల్లా నేచురల్ పార్మింగ్ అసోసియేట్ చక్రవర్తి అన్నారు. సోమవారం తర్లువాడలో ప్రకృతి వ్యవసాయ విధానంలో రబీ పంటలకు ఆశిస్తే పురుగులు తెగుళ నివారణకు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సామూహిక కషాయాల తయారీపై శిక్షణనిచ్చారు.కార్యక్రమంలో నేచురల్ ఫార్మింగ్ డివిజన్ మాస్టర్ వనజ, ట్రైనర్ పద్మ, మండల ఇన్‌ఛార్జి రామారావు, యూనిట్ ఇన్‌ఛార్జి పైడిరాజు రైతులు పాల్గొన్నారు